

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం , 23 మే , 2024 పేజీలు : 02


## కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో
## ఎస్పి సింధు శర్మతో కలసి రోడ్డు భద్రత కమిటీ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, మే 22:**

రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రాష్ట్ర రహదారుల ఇంజనీరింగ్ అధికారులు, పోలీసులు పటిష్ట చర్యలు తీసు కోవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్పీ సింధు శర్మతో కలిసి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతూ మానవ తప్పిదాలు, రోడ్డు నిర్మాణంలో కొన్ని లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతూ మృత్యువాత పడుతుండడం భాధా కరమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధలను పాటించేలా చూడాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారి 60 కిలో మీటర్ల మేర ఉందని, దగ్గి, సదాశివనగర్, బిక్నూర్ టోల్ ప్లాజా, ఆర్టీఏ చెక్ పోస్ట్, టేక్రియాల్ తదితర ప్రాంతాలలో తరచుగా రోడ్డు ప్రమాదాల వల్ల మృత్యువాత పడుతున్నారని అన్నారు. గత సంవత్సరం జిల్లాలో 550 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ప్రమాదాలకు గల కారణాలను క్షుణ్ణంగా తెలుసుకొని, నివారణకు తగు చర్యలు తీసుకో వాలన్నారు. ప్రధానంగా బ్లాక్ స్పాట్ లను గుర్తిం చడంతో పాటు స్పీడ్ బ్రేకర్లు, రుంబుల్ స్ట్రిప్స్, బ్యారికేడింగ్, స్టడ్స్ , బ్లింకర్స్, కల్వర్టుల వద్ద రేడియం స్టిక్కర్లు, మలుపుల వద్ద సూచిక బోర్డులు, బాణం గుర్తులు, స్పీడ్ గన్ లు, సి.సి. కెమెరాలు, హైమాక్స్ లైట్లు వంటివి ఏర్పాటు ప్రాంతాలను గుర్తించి తగు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బైపాస్ రోడ్ నుండి ప్రధాన రహదారి పైకి వచ్చే మార్గంలో స్పీడ్ బ్రేకర్ లు నిర్మించాలని, అత్యవసర సమయంలో వాహనాలు రహదారి ప్రక్కన ఆపడానికి తగు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన గంట సమయం గోల్డెన్ పీరియడ్ అని, తక్షణ వైద్య సహాయం అందేలా చూడాలని, వెంటిలేటర్ తో అంబులెన్స్ సిద్ధంగా ఉండాలని, ఆసుపత్రిలో అత్యవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. రహదారులపై ప్రమాదాలు జరిగి నప్పుడు ప్రతి ఒక్కరు మానవతా దృక్పధంతో బాది తులకు సహాయం చేయాలని, 108 అంబులెన్సు కు కాల్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎఎస్పీ కాజల్, డిఎస్పీ నాగేశ్వర్ రావు, నేషనల్ హైవే రెసిడెంట్ ఇంజనీర్ రామారావు, టోల్ గేట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ రవిశంకర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్ సింగ్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ సీనియర్ అసోసియేట్ నూర్ ఖేతార్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీ విజిట్ చేసిన ఎంపీడీవో



లింగంపేట్ 22 సూర్య,మేజర్ న్యూస్

నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ అన్నారు.ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని సూరాయిపల్లి,జగదాంబ తండా, ఎల్లమ్మ తండా, ఎల్లారం గ్రామాల్లోని కంపోస్ట్ షెడ్డ్, నర్సరీలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కకు నీరు పెట్టి మొక్కలను కాపడాలన్నారు. కంపోస్ట్ షెడ్డులో తడి,పొడి చెత్తను ప్లాస్టిక్ ను,సీసా వక్కలను వేరు చేయాలన్నారు.వివిధ గ్రామాల కార్యదర్శులు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఉన్నారు.

## బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్

బాన్సువాడ, మే 22, సూర్య మేజర్ న్యూస్ :

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ బుధవారం సస్పెన్షన్ కు గురయ్యారు. దీనికి సంబంధించిన ఉత్తర్వలను నిర్మల్ జిల్లా కలెక్టర్ దివ్య ఆదేశాలు జారీ చేశారు. పూర్తి వివరాలోకి వెళ్తే.., బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్న హలీ నిర్మల్ జిల్లా భైంసా మున్సిపల్ కమిషనర్ గా పని చేశారు. అక్కడ పని చేస్తున్న సమయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను నిర్మించుకోవడమే కాకుండా ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించి అక్రమంగా నిర్మించుకునే వారికి సహకరిస్తూ అక్రమ భవన నిర్మాణాలకు, ప్రభుత్వ భూములను అక్రమంగా ఇతరులకు అంటగట్టి తదితర అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై విచారణ జరిగింది. అది నిజమని తేలిందని, దీంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ విషయమై అయినను వివరణ కోరగా తనను సస్పెండ్ చేస్తూ వెలువడిన ఉత్తర్వులు నిజమేనని తెలిపారు.

## మెరుగైన విద్యను అందించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, మే 22 :

అణగారిన వర్గాలకు మెరుగైన విద్యను అందించి విద్యా విప్లవం సృష్టించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లాకలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు కార్య క్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని అన్నారు. సమాజ నిర్మాణానికి అవిరళ కృషిసల్పిన మహోనీయుడు భాగ్యరెడ్డి అని అట్టి మహనీయుల జీవిత చరిత్రను బాలబాలికలకు తెలియచెప్పాలని, వారి ఆశలు,





ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి రజిత, ఎస్సి కార్పొరేషన్ ఈ డి దయానంద్, గిరిజనాభివృధికారి అంబాజీ, సిపిఓ రాజారామ్, తదితరులు పాల్గొన్నారు.

## 24న మున్సిపల్ సాధారణ సమావేశం

కామరెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, మే22 :



కామారెడ్డి మున్సిపల్ సాధారణ సమావేశాన్ని ఈ నెల 24న ఉంటుందని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## డెంగ్యూ వ్యాధితో మృతి చెందిన బాలుని ఇంటిని సందర్శించి నివేదిక సేకరించిన వైద్యులు



ఎల్లారెడ్డి, మే 22, సూర్య మేజర్ న్యూస్ :
ఎల్లారెడ్డి మున్సిపల్ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పేలల కృష్ణ కుమారుడు మణిదీప్ (11) డెంగ్యూ వ్యాధి సోకి కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈనెల 21న మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం నాడు ఎల్లారెడ్డి డిప్యూటీ డిఎంహెచ్వో శోభారాణి, సహచర వైద్య బృందంతో కలిసి ఎల్లారెడ్డి లోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని అన్నారు. ఆ ఇంటి చుట్టుపక్కల 50 ఇండ్లను సర్వే చేసి వారి నుంచి రక్తపు నమూనాలను సేకరించి మందులను పంపిణీ చేశారు. ఆ వీధిలో రేపు ఆరోగ్య శిబిరం కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఉండాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మత్తమాల పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ శరత్, సూపర్వైజర్ రాణి, ఆరోగ్య కార్యకర్త ఇందిరా, ఆశ వర్కర్ సంధ్యా, విజయ, ఆరోగ్య బోధకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చూడాలి: డిపిఓ

బిక్కనూర్, మే 22, సూర్య న్యూస్ :
మండలంలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని డిపిఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో ఉపాధి హామీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల తీరుతన్నులను అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని సూచించారు. అలాగే గ్రామాలలో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు



# ఎస్పీ కార్యాలయంలో నెలవారి సమీక్ష

## సమావేశంలో ఉత్తమ సేవలందించిన పోలీసు సిబ్బందికి అవార్డులను అందజేస్తున్న జిల్లా ఎస్పీ సింధు శర్మ




కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 22:
సైబర్ నేరాల భారీన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ కోరారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో నెలవరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారుల ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగులు, జూదం, మట్కా అలాంటి అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు..జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు...ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి గారు సూచించారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పి అవార్డులు అందజేసి అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో ట్రైనింగ్ ఐపీఎస్ కాజోల్ సింగ్, డిఎస్పిలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ తిరుపయ్య , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి , సిఐలు , ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, మే 22
1993-94 విద్య సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బిచ్కుంద మరియు బోధన్, జుక్కల్, మద్నూర్, ఎల్లారెడ్డి, గాంధారి, నిజామాబాద్, కామారెడ్డి తదితర మండలాలకు సంబంధించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని బోధన్ పట్టణంలోని స్థానిక అజాం గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థిని విద్యార్థులు నాటి ఆజామ్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నాటి కలెక్టర్ గా అప్పటి కలెక్టర్ చక్రపాణి జాయింట్ కలెక్టర్ అజయ్ సహాని అప్పటి బోధన్ సబ్ కలెక్టర్ సోమేశ్ కుమార్ ల విధి నిర్వహణ సమయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లోని సదరు పాఠశాలలో 41 మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుని 39 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి సదరు ప్రభుత్వ పాఠశాలకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థినీ విద్యార్థులు నాటి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాన్ని బోధన్ పట్టణంలో నిర్వహించి సదరు ప్రధానోపాధ్యాయునికి ఘనంగా శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించి తమ విద్యాభ్యాసం నాటి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సదరు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లతో సత్ప్రవర్తన ద్వారా మంచి స్థాయిలో ఉపాధ్యాయ వృత్తి మొదలుకొని ఆయా ప్రభుత్వం శాఖలలో ఉన్నత కొలువులను పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన సత్ప్రవర్తన తో కూడిన నియమాలుని పాటించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని దానికి నిదర్శనమే తమ విద్యా బోధన ద్వారా ఉన్నత స్థాయికి చేరుకొని ఉన్నత పదవుల్లో ఉండడం తనకెంతో గర్వకారణమని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అయినటువంటి బోధన్ నియోజకవర్గానికి చెందిన శంకర్ తోపాటు ఆయా విద్యార్థిని విద్యార్థులు శారద, విశ్వాసిని, సత్యవతి, హనుమవ్వ, బాబుషా లాలు మరియు సంతోష్ కుమార్ లతోపాటు గోపి కుమార్ చంద్రశేఖర్ ఆర్ సుభాష్ హిరామన్, శంకర్, సురేష్ బాబు లతో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.